# మరుద్వేవో మహేశ్వరరి

*పిల్లల మానస సరోవరాల్లో ఒడిపంతుళ్ళ మనసులు నిర్మలంగా నీలాకాశంలా ప్రతిబింబించాలి. పంతుళ్ళలోని కాఠిన్యం పిల్లల మనసుల్ని కకావికలు చేస్తే, వారిలోని మాలిన్యమే పిల్లల లేత మనసుల్లో ప్రతిబింబిస్తే వ్యక్తులుగా వారి ఎదుగుబాటుకు గొడ్డలి పెట్టే అవుతుంది.*

*"అంజనా నందనం వీరం జానకి శోక నాశనం*
*కపీశ మక్ష హన్తారం వందే లంకా భయంకరం..."*

పుస్తకంలో ఉన్న ఆంజనేయ స్వామి పటం తీసి కళ్ళ కద్దుకుని రెండు చేతులూ జోడించి ఓ క్షణం ధ్యానంచేసుకుని పెరట్లోకి వెళ్ళాడు దయానిధి.

"దయానిధీ! పాకుడు జాగ్రత్త." నూతి దగ్గర స్నానం చేస్తున్న పద్నాలుగేళ్ళ దయానిధిని హెచ్చరించారు కేశవరావుగారు.

స్నానం పూర్తిచేసి ఆదిత్య హృదయం చదువుకుంటూ, గావంచా రాసుకుని, నిక్కరూ చొక్కా ఆరవేసుకుని, క్రిందటి సాయంకాలం ఆరవేసుకున్న బట్టలు తొడుక్కుని బయటకు బయలుదేరబోతున్న దయానిధిని కేశవరావుగారి భార్య కామాక్షమ్మ పలకరించింది.


"...అన్నట్టు ఇవాళ సోమవారంకదూ! సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గారి భార్యని స్కూలు జీతం కట్టడానికి ఏమైనా సాయం చెయ్యమని అడుగు...ఇంకెన్నాళ్ళులే —ఈ సంవత్సరం కళ్ళు మూసుకుంటే ఏ ఇంజనీరుగారో పుణ్యం కట్టుకోకపోరు. మీ కష్టాలు గట్టెక్కి ఏట్టే...మీ అమ్మ అదృష్టం...వెళ్ళు..."

'నిజమే, ఈ రోజు సి. ఐ. గారి భార్యను అడగాలి. వాళ్ళబ్బాయివి ఓ జత బట్టలూ, పదో క్లాసు పుస్తకాలూ, జీతానికి కొంత డబ్బు! ఇన్ని అడగడం ఎలా? ఆయన ఉంటే ఇంట్లోకి వెళ్ళడానికే జంకు...పొద్దున్నే వెళ్ళి వారం చెప్పకపోతే బాధపడదనికే శవరావుగారు గుర్తు చేస్తూనే ఉంటారు.'

ఆలోచిస్తూ దయానిధి తలుపు దగ్గరగా జేరవేసి వీధిలోకి వెళ్ళాడు.

దయానిధి విశ్వేశ్వరరావ్ మేష్టారి కొడుకు. మేష్టారు దయానిధిని ఆరో క్లాసులో వేసి సంవత్సరం తిరగక ముందే మాయదారి కడుపునొప్పి వచ్చి హఠాత్తుగా పోయారు.

దయానిధి తల్లిని ఓదార్చడం కేశవరావ్‌గారికీ,



పని తర్వాత...

ఎస్. ఎస్. క్రిష్ణ, (హైదరాబాద్)

కామాక్షమ్మకీ బహు కష్టమైపోయింది. సహోద్యోగులు, ఒకే ప్రైమరీ స్కూల్లో పనిచేస్తున్న వాళ్ళు.

'మీ అబ్బాయిని మేం చూసుకుంటాం....భగవంతుడు మీకు అన్యాయం చేశాడు...' కేశవరావ్ గారు భరోసా ఇచ్చారు.

'నాకు ఏడుగురు బిడ్డ లనుకుంటాను, వదినా! మీరు మీ అన్నగారి దగ్గరకు వెళ్ళి కాలక్షేపం చెయ్యండి. ఏ ముంది—వాడు ఆ పది క్లాసులూ చదివేస్తే మీ అన్నం ఎవరు తినాలి?'—కామాక్షమ్మ.

కామాక్షమ్మ దయానిధిని ఇంటిలో ఉంచుకుందంటే ఇరుగమ్మా, పొరుగమ్మా నోళ్ళు నొక్కుకున్నారు.

'ఎంతైనా తెలివైన ఘటం, నలుగు రాడపిల్లల తల్లి. మొదటిదానికి పెరుగుతున్న జాగ్రత్త పెట్టుకుంటోంది'—ఎదురింటి ప్లీడరు గుమాస్తాగారి సహధర్మచారిణి.

'ఛ, ఛ, అవేం మాటలు, కన్నమ్మకి కన్నంత వావు!' ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్‌గారి కారు డ్రైవర్ పతీమణి.

'ఒక్క కుర్రవాడిని తేనామాత్రం, వీళ్ళెక్కడ పోషించగలరూ? అందులో ఈ రోజుల్లో'—మరో ఆవిడ.

మంచి మనసుతో ముందుకుతే వచ్చారు గాని, ఆరుగురి పిల్లలతో కేశవరావ్‌గారికి కష్టం అనిపించడం మొదలైంది దయానిధిని పోషించడం.

ఆ సంవత్సరం గడిచింది. మంచి మార్కులతో దయానిధి పాసయ్యాడు. వీధి మధ్య డాక్టరుగారింటి దగ్గర పాఠాలు చెబుతూ ఆ మహాలక్ష్మమ్మగారితో మొరపెట్టుకున్నారు కేశవరావ్‌గారు. మద్రాసులో చదువుతున్నా రావిడ. మహాలక్ష్మమ్మ కేశవరావ్‌గారికి సలహా చెప్పింది.

ఆయన చెప్పడమూ, ఇల్లాంటి విషయంలో ఒకరు కాదనడమూనా? కేశవ్‌రావ్‌గారు తేలికగా పరిష్కారకుదిర్చేశారు. అయితే కుర్రవాడి ఉనికి మాత్రం కేశవరావ్ గారింట్లోనే. ముందు రెండు మూడు రోజులు కేశవరావ్‌గారూ, కామాక్షమ్మా గిజ గిజ లాడిపోయారు, దయానిధిని బయటకు భోజనానికి పంపడానికి.

కేశవరావ్‌గారి ఆశీర్వచనం, ఊళ్ళోవాళ్ళ మంచితనం దయానిధికి ఏ లోటూ లేకుండా జరిగిపోతోంది. పన్నెండవ సంవత్సరంలో దయానిధికి

ఉపనయనమూ జరిగిపోయింది. ఊళ్ళోకి కంచి కామకోటి పీఠాధిపతి రావడమూ, సామూహికంగా ఉపనయనాలు జరిపించడమూ, పద్మనాభం సమక్షంలో దయానిధికి మాలో పోలికనుంచి వటువుతో పాటు ఆ బంధ్యంపోయినా పడిపోయింది.

పదో క్లాసులోకి వచ్చేశాడు దయానిధి. అయితే అతనికి బాగా పట్టుబడనిదల్లా ఒకటే— ఒకర్ని నోరు విడిచి చటుక్కున ఏదైనా అడగడం. పక్క నుంచి కేశవరావ్‌గారో, ఆయన భార్యో లేక ఇంకెవరో ఫలానా వస్తువు ఫలానా వారిని అడగాలని గుర్తుచేస్తే కాని దయానిధి వారి నడగడం రివాజు కాదు.

ఆరున్నరకే వీధి అరుగుమీద ఇద్దరు మఫ్టీ జవాన్లు, ఇద్దరు యూనిఫారం కానిస్టేబుల్స్ ఉన్నారు సిఐ గారింటి దగ్గర. దయానిధి తలవంచుకుని లోపలికి వెళ్ళాడు. సిఐగారు గడ్డం గీసుకుంటూ "ఏం ఒయ్, పరీక్ష పాసయ్యావా?" అని పలకరించారు.

"పాసయ్యా, సార్! పదో తరగతికి వచ్చా!"


వరిధాన్యం మీపాలిట వరం




జైకిసాన్ సంపూర్ణ 19:19:19 ఎన్‌పికె శక్తికి ఫలితం

అన్నిటికన్న ఎక్కువ శక్తిగల మిశ్రమం పంటలకు అత్యధిక పోషణ

జైకిసాన్ సంపూర్ణ :

19% నత్రజని, 19% ఫాస్ఫేట్, 19% పొటాష్. ఈ విధంగా నత్రజని, ఫాస్ఫేట్, పొటాష్‌లు యీ పాళ్ళలో ఉండటం మూలంగా యిది ప్రపంచంలో అత్యంత పుష్టికరమైన ఎరువు; దీని కూర్పు అత్యంత శక్తివంతమైనది. ఇది మూడు పోషక పదార్థాలను ఒకేసారి భూమిలోకి వదులుతుంది. దీని ఉండలు నీటిలో పూర్తిగా కరిగిపోతాయేమో, వాటి సారం వెంటనే మొక్కలకు పడుతుంది. ఒక్క ఉండ కూడా వృధా కాదు. పొటాష్ లోపంగల నేలలకు యిది మరీ అనుకూలమైనది. విత్తే సమయంలో జైకిసాన్ సంపూర్ణ వేసి, పుష్కలమైన పంటలు పండించండి.

అత్యంత శక్తికీ, సత్వర పెరుగుదలకూ జైకిసాన్ ఎరువులు
జువారీ వర్తకుల పసుపుపచ్చని దుకాణాలలో దొరుకుతాయి. జైకిసాన్ చిహ్నం గుర్తుంచుకొనండి.

జై కిసాన్ రాజ్యం-ధాన్యలక్ష్మీసామ్రాజ్యం.




జువారి అగ్రో కెమికల్స్ లి. గోవా
ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు : కర్నూలు, సికింద్రాబాద్, పాంజిం, బెంగుళూరు, హుబ్లి, నాగపూర్, పుణె.

JAI KISAAN

లింటాస్-ZUA.56.203 TL

"గుడ్ బాయ్!"—అనేసి విహారాలు ట్రేస్ చేసు కోడంలో లీనమై పోయారు సి. ఐ. గారు. — పూజా మందిరం దగ్గర శివస్తోత్రం చదువుకుంటున్న అన్న పూర్ణమ్మ గారు పక్కకు తిరిగి చూశారు.

"రా బాబూ! నువ్వొస్తావనే అనుకుంటున్నాను. బాబీ నీకు పుస్తకాలు ఇచ్చేస్తానన్నాడు. చిన్నవాడు కొత్తవి కొనుక్కుంటావంటున్నాడు. అనసూయా! దయానిధికి కాఫీ, ఫలహారం పెట్టు..."

అన్న పూర్ణమ్మగారు లేచి గాడ్రెజ్ బీరువాలో వెండి మరచెంబులోంచి మూడు పదులు తీసి టిఫిన్ తింటున్న దయానిధికి ఇచ్చారు.

సోమవారం అంటే ఏడు రోజుల్లోనూ మహోత్సవం అయిన రోజు దయానిధికి. పొద్దున్నే కాఫీ, ఫలహారమూ కూడా పెట్టేస్తారు ఆవిడ. తను నోరు విడిచి అడగ కుండానే తనకు కావలసినవి అర్థం చేసుకుని ఇచ్చే అన్న పూర్ణమ్మ గారు.

ఆవిడ వెనకనుంచుని ఆంజనేయ మూర్తి పటానికి చేతులు జోడించాడు దయానిధి.

"వస్తానమ్మగారూ!" చేటంత ముఖం చేసుకుని శుభవార్త చెప్పడానికి కామాక్షమ్మగారి దగ్గరకు వెంటనే బయలుదేరాడు.

తల్లంటే దయానిధికి కామాక్షమ్మ గారే—"మీ అమ్మకి ఉత్తరం రాశావా?" అని ఆవిడ అడిగితే "ఉత్తరం రాయకపోతే క్షేమంగా ఉన్నట్టే కదండీ!" అనేసేవాడు. ఇంటికి వచ్చి ఆవిడకి శుభవార్త చెప్పాక వాళ్ళ మూడో అమ్మాయి శశికళను తీసుకెళ్ళి పాఠం చెప్పడం మొదలెట్టాడు.

స్వాతంత్ర్య దినోత్సవం గురించి చెప్పి, బ్రిటిష్‌వారి పాలన ఎందుకు వచ్చిందో, భారత దేశాన్ని జలగల్లా పీల్చి పిప్పిచేసిన విదేశీయులెవరో ఉద్రేకంగా చెప్పుకు పోతున్నాడు దయానిధి.

"మావయ్యా! నాకు ఈ పటం ఇయ్యవూ?"

"బావుంది. నే చెబుతున్నది వినకుండా బొమ్మ గురించి ఆలోచిస్తున్నావా?"— దయానిధికి ఆ ఆంజ నేయమూర్తి పటంలంటే వల్లమాలిన భక్తి. అది పోగొట్టుకోవడమంటే దిగులు, భయం.

విజయనగరం ఆంజనేయమూర్తి దర్శనం చేసుకున్న తరవాతనే తను కలిగాడని వాళ్ళమ్మ అతనికి చెబుతూ ఉండేది. ఆవిడ టాటా వెళ్ళిపోతూ పెట్టె లోంచి ఆ పటం తీసి ఇచ్చింది. ఫ్రేము కట్టించడం ఇష్టంలేక పుస్తకంలోనే దాన్ని ప్రాణపదంగా దాచు కున్నాడు. పొద్దున్నే లేవగానే పటం ముందు నోక్షణం ధ్యానం చేసుకోవడం దయానిధికి అలవాటు.

ఆరోజు పొద్దున్నే నో ప్రార్థన పత్రం సమర్పించు కున్నాడు అంజనీ కుమారుడికి.

తను అవతలే పోట్టే. మొదటి బెంచిలో సీటుదొరక్క పోతే తనకు ఏం కనపడదు. మాస్టారు తనవంక చూస్తూ పాఠం చెబితే ఎంతో బాగుంటుంది. ఆ అప్పలస్వామికి తనతో ఈడు. తనకు ముందు బెంచీలో కూచో నివ్వ కుండా ఏదో ఒక కుతంత్రం పన్నుతూనే ఉంటాడు. వాడికి వొంగుదార్లు చాలామంది ఉన్నారు. వరహాలు, నిర్మలానూ, ఛైర్మన్‌గారి అబ్బాయి.

"దేవా! పదో క్లాసులోనైనా నాకు మొదటి బెంచీ దొరుకుతుంది తండ్రీ..."—మరోమాటు పటం బయ టికి తీసి కళ్ళకద్దుకున్నాడు.

"మావయ్యా! నాకియ్యవూ, జాగ్రత్తగా దాచు కుంటా!"

"పోనీ ఇస్తాలే... ఈరోజు ఫస్టు బెంచీలో సీటు దొరికితే తప్పకుండా ఇస్తా... జాగ్రత్తగా ఉంచుకోవాలి సుమా!" ... "నాకు కడుపు నెప్పెడుతూంది."

శశికళ దిగ్గున లేచి లోపలికి వెళ్ళిపోయింది. కొంచెం సేపు అటే చూస్తూ ఉండిపోయాడు దయానిధి పటం లోపల దాచేసి లేచాడు.

'కూట పెట్టేని జనమ బావూ! ఒక్కడు గంజి నీళ్ళోయండి మాప్రో'

బాండేజీలు కట్టిన మొండి చేతులు పైకెత్తి బండి మీద నుంచి అరుస్తున్నాడు కుష్టురోగి. బండి ఈడ్చుస్తున్న ఆడమనిషి రోగం అంతగా ముదరలేదు. ఆమె కూడా మధ్య మధ్య 'ధరమాత్మ బాబులు... గంజి కాసుకుంటాం... [illegible]' అంటూ అరుస్తోంది ఇంటింటి దగ్గరా ఆగి.

## నాదపల్లి
## విజయ భాస్కర రామారావు



భుజం మీద కండువాలా ఓ మూట, చేతిలో మరో మూట పట్టుకుని, వినీ వినీ పన్నున్న జోగినాథంగారికి ఛైర్మన్ గారింట్లోకి వెళ్ళడానికి అవరోధాన్ని కలిగించారు కుష్టురోగులు.

"ఛే, ఛే, దరిద్రంలే!"

"కనపడలేని జనమబాబూ... కనికరించయ్యా!"

ఓ సత్యనారాయణవ్రతం చేయించి, కమిషనర్ గారింట్లో జంధ్యం వేయించి, ఛైర్మన్ గారింట్లో దేవతార్చన అయ్యాక స్వయంపాకం పుచ్చుకుని మరీ స్కూలుకి వెళ్ళాలి. కనీసం పదకొండు గంటలకైనా వెళ్ళకపోతే పుచ్చుకున్న జీతం అరగదేమోనన్న పక్కబెదురు జోగినాథం గారికి లేకపోయినా సమర్థుడైన హెడ్మాస్టర్ అన్యాపదేశంగా తన ఎదుట అనే మాటలు గుచ్చుకుంటాయనే భయం మాత్రం ఉంది.

"నమస్కారం బాబూ!"

సావిట్లో కొలువు తీర్చుకుని కూర్చున్న ఛైర్మన్ గారికి ఒక నమస్కార బాణం వేసి గబగబా లోపలికి వెళ్ళి దేవతార్చన ప్రయత్నంలో దూకబోతున్న జోగినాథంగారికి ఛైర్మన్‌గారి పిలుపులో కొంత హడావుడి వినిపించింది.

క్షణంలో సావిట్లోకి వచ్చారు.

"పంతులుగారూ! ఇవ్వాళ పాఠాలమీద శ్రద్ధ వహించాల్సిన అవసరం వస్తోంది. దేవతార్చనలూ, వ్రతాలూ, పెళ్ళిళ్ళూ, తద్దినాలూ కొన్నాళ్ళపాటు వదిలి పెట్టుకోడం క్షేమం."

రంభా, ఊర్వశీ, తిలోత్తమా ఇత్యాది దేవతా స్త్రీలు లేరన్నమాట కాని, దేదీప్యమానంగా వెలిగిపోతోంది పట్టపగలు ఛైర్మన్‌గారి సభ. సభా సమక్షంలో ఈమాట విని కొంచెం తత్తరపాటు చెందారు జోగినాథంగారు. కారణం వివరించారు ఓపికగా ఛైర్మన్‌గారు.

"ఈ డి. ఈ. ఓ. అమ్మగారు చండశాసనురాలు. ఆవిడకు మనదగ్గర అవసరాలేం లేవు. ఆ తరవాత ఎటు తిరిగి ఎటొచ్చినా నేనడ్డలేను. తరవాత మీ ఇష్టం."

పిడుగు మంత్రం, బియ్యం మంత్రం విడివిడిగా విపులంగా తెలుసుకుని సమయస్ఫూర్తితో వాటిని ఉపయోగించడం స్పష్టంగా తెలిసిన ఛైర్మన్‌గారు తన ఆదేశాన్ని విసిరేసి షావుకారు నర్సింతో మంతనాలలోకి వెళ్ళిపోయారు.

జోగినాథంగారికి వెంటనే చెమటలు పట్టేసినా తమాయించుకుని కాలానుగుణ్యంగా దేవతార్చన కాస్త తొందరగా ముగించి మామూలు బరువుతో ఇంటిముఖం పట్టారు.

కుష్టురోగులు గుంపు కళ్ళల్లో పడ్డారు. అయితే ఈసారి జోగినాథంగారి హృదయం ఆ కంఠంలోని దైన్యానికి కించిత్ కరిగింది. జేబులోంచి ఓ నాణెం తీసి, ఎందుకైనా మంచిదని మరోసారి చూసి పావలాకాసు కాదని నిశ్చయించుకున్నాక విసిరి గిత్తె డబ్బాలో పడేశారు.

కొంతదూరం వెళ్ళేసరికి ఓ శిష్య పరమాణువు కనపడడం, పంచులు ఇంటికి పంపడం, గాలి దుమారంలా హెచ్. ఎమ్. గదిలోకి వెళ్ళి సంతకం చెయ్యడం జరిగిపోయాయి.

"చూడండి జోగినాథంగారూ!" వెనక్కి తిరిగి వెళ్ళబోతున్న మాష్టారు గిరుక్కున వెనుదిరిగారు. "నాకు ఈ అడ్మిషన్లూ, టీసీలూ ఊపిరి ఆడకుండా ఉన్నాయి. సెవన్త్ ఏకి మీరు కాస్త వెళ్ళి వాళ్ళను ఎంగేజ్ చేద్దురూ!"

జోగినాథంగారు క్లాసులోకి వెళ్ళిన కాసేపటికి నిశ్శబ్దం [illegible] వచ్చింది. తరువాత పిల్లలూ అవీ అటూ ఇటూ సర్దుకున్నాయి. మేష్టారు బల్లమీద సుద్దముక్కా, డస్టరు పెట్టి మొట్టికాయల ఆయాసం తీర్చుకోడానికి కుర్చీలో మెల్లగా కూచున్నారు. మొదటి బెంచీమీద ఏడుగురబ్బాయిలు కిటకిట లాడుతూ కూచున్నారు.

"ఎందుకర్రా అలా క్రిక్కిరిసిపోయి కూచుంటారు...ఒరేయ్ నువ్ ఆ ఖరి బెంచీకి వెళ్ళు." జోగినాథంగారి కళ్ళు దయానిధిమీద పడ్డాయ్.

"నేను ముందొచ్చాను, మాష్టారూ! ఈ కైలాస్ కుమార్ ఇప్పుడొచ్చి ముందుబెంచీ ఆక్రమించుకున్నాడు. ఈ నరహరి వాడిని పిలిచాడు."

"ఛప్, నోర్మూయ్ వెధవా! చిన్నా పెద్దా మానుకో అక్కర్లేదూ. ఎవరిని పెడితే వాళ్ళని ఏక వచన ప్రయోగం చెయ్యడమే...ఫో వెనక్కి, కుదా సానా కూర్చో నాయనా కైలాస కుమార్!"

"ఎంతమంచి!" వెనకాతలనుంచి ఒక గొంతు. మరో పక్కనుంచి చిన్న కోతికూత.

"ఎవరది?" గర్జన.

నిశ్శబ్దం.

"వెధవకానా, ఇల్లాంటి అల్లర్లు కూడా చేయమన్నావన్నమాట. ఈ ముష్టి వెధవలు కూడా దొరక్కుండా పోనవ్...ఛైర్మన్ గారబ్బాయితో నీకు పోటీ ఏమిటి?"

ఆఖరి బెంచీవరకూ చెవి కట్టుకుని వచ్చి రెండు లెంపకాయలు కొట్టారు దయానిధిని.

అల్లాంటి సంఘటన ఏ నాడూ ఊహించని దయానిధికి కళ్ళు చెమ్మగిల్లాయి. కొంచెం వణుకుతూ గుడ్లనీళ్ళు కుక్కుకుని అలానే నుంచున్నాడు.

క్లాసులో నిశ్శబ్దం రాజ్యం చేస్తుండగా తన శక్తినీ, సామర్థ్యాన్నీ బుజువు చేసుకున్న జోగినాథంగారు సంస్కృత సంధులు పాఠం చెబుతున్నారు.

సవర్ణ దీర్ఘసంధి చెబుతుండగానే గంటయిపోయింది. ఆఖరి బెంచీలో కూచుని మెడ పైకెత్తి చూస్తున్న దయానిధికి మెడనొప్పి పుట్టి డస్కుమీద తల వాల్చేశాడు.

పిల్లలెవరూ అతన్ని పలకరించలేదు.

ముందుబెంచీలో మాత్రం కిలకిలా నవ్వుతూ జోరుగా ఉన్నాయ్. తరవాత పీరియడ్ ఇంగ్లీషు మాష్టారు వచ్చారు.

మొదటిరోజే అయినా రోజు మంచిదని పాకెట్ ఎ లిటిల్ ఖావ్ డూ అన్న పద్యం ప్రారంభించారు.

దానికి ఉపోద్ఘాతంగా నాలుగు మాటలు చెబుతూ మెడ ఎత్తి ఎత్తి వినుగెత్తి నుంచుని పాఠం వింటున్న దయానిధి వంక చూశారు.

"ఏం ఓయ్, అలా నుంచున్నావ్, ముందు బెంచీలోకి రారాదూ?"

"తెలుగు మాష్టారు అతన్ని మొదటి బెంచీలో కూర్చున్నందుకు కొట్టారు, సార్!" లేచి నుంచుని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గారబ్బాయి జరిగిన విషయం వివరించాడు. అనునయంగా నరహరికి, కైలాస్ కుమార్‌కి చెప్పి వాళ్ళను వెనుక బెంచీలలో కూర్చోబెట్టి దయానిధిని ముందు కూర్చోబెట్టారు మాష్టారు.

పద్యం రెండుసార్లు చదివి, పిల్లలచేత చదివించి ప్రతిపదార్థాలు, అర్థ వివరణ తరవాత చెబుతానని క్లాసు ముగించారు.

పాఠం వింటున్నంతసేపూ తను చిన్నవాడైనా చెయ్యగలిగిన ఘన కార్యాలను గురించి ఆలోచిస్తూ మరో ప్రపంచంలోకి వెళ్ళిపోయాడు దయానిధి.

తరవాత పీరియడ్ లెక్కలు. మాష్టారు రాగానే అడుగు చూసుకుని ఫిర్యాదు చేశాడు నరహరి.

"ఏమిటన్నావ్?" లెక్కల మాష్టారు ఓ క్షణం ఆలోచించే అవకాశం కోసం అడిగారు.

నరహరి వివరించాడు.



ఇటీవల వేములవాడలో జరిగిన నటరాజ కళానికేతన్ వార్షికోత్సవాలలో శ్రీ మామిడిపల్లి సాంబశివశర్మ గారిని డి. ఇ. ఓ. శ్రీ మల్లయ్య సత్కరించారు. 'నవత' సంచికావిష్కరణ శ్రీ దాశరథి రంగాచార్య చేశారు. పక్కన సభాధ్యక్షులు శ్రీ గజ్జెల మల్లారెడ్డి. ప్రధాన అతిథి శ్రీ ఎల్లోరా.

"నువ్ ఏ మంటావ్ అబ్బాయ్?" దయానిధిని అడిగారు.

తను చెప్పవలసినది దయానిధి చెప్పాడు.

"ఇప్పుడు నువ్ ముందు బెంచీలో కూచున్న మాట నిజమే. నిన్ను ఇక్కడ కూచోబెట్టినది ఇంగ్లీషు మాష్టారు కదూ! కాని, న్యాయంగా నువ్ మొదటి గంటలో ఏ బెంచీలో కూచున్నావో అక్కడికి వెళ్ళిపో. అందరూ మొదటి పీరియడ్లో కూచున్నట్లే కూర్చోండి."

తనకి కావలసినట్టు తీర్పు చెబుతూ, తార్కికంగా కనపడే తీర్పు చెప్పారు లెక్కల మాష్టారు. వరహారీ, కైలాస్‌కుమార్ ముందు బెంచీలో పీఠం వేశారు. మళ్ళీ చివరి బెంచీ అయింది దయానిధికి. చేతికి చిక్కిం దనుకున్న స్వర్గం చేయిజారి పోయింది.

మొదటి పూట నుంచి శూరత్వంతో పాఠాలు ప్రారంభమయ్యాయి.

'మధ్యాహ్నం బడిలేదు. రేపు అసలు టైమ్‌టేబిల్ పెడతారు' అని హెచ్. ఎమ్. గారు వచ్చి చెప్పడంతో పిల్లలు ఇళ్ళకు మళ్ళారు. మధ్యాహ్నం శశికళ వచ్చి దయానిధిని ఆంజనేయ మూర్తి పటం అడిగింది. మెల్లగానచ్చచెప్పాడు ఆమెకు—"ఇక్కడేఉందమ్మా—నీకు చూడాలనిపించినప్పుడు ఇక్కడికి వచ్చి చూసుకో! ఆ!"

"సరేలే. పోనీ రేపు ఇస్తావా?"

"చూద్దాంలే!" శశి [illegible] నలుగురిలో భంగపాటు పొందిన దయానిధి [illegible] ఏలో లేదు. ఎంత మళ్ళీ ఆ విషయం ఆలోచించకూడదనుకున్నా అదే అదే జ్ఞాపకం వస్తోంది. తెలుగు మాష్టారి కాఠిన్యం కంటే లెక్కల మాష్టారి ఉదాత్త అనే మనసుని ఎక్కువ గాయపరిచింది.

తనను కైలాస్‌కుమార్ వెంట తరుముకొస్తున్నాడు. ఆయాసం, అలసట గుండెలు భగ్గున మండుతున్నాయి. శ్వాస ఇక ఆగదు. తను పడిపోతాడు. కైలాస్ తనను కరిచేస్తాడు.

కైలాస్ కుక్క కాదు. పులి.

పులి తనకు చేజిక్కిన జంతువుని చంపి కొన్నిరోజులు వదిలేసి దాని కళేబరం కుళ్ళిన తరవాత తింటుంది. ఊపిరితిత్తుల్లో మంటలు రగుల్తున్నాయి. నోటిలో తడి ఏ నాడో ఆరిపోయింది. తరుముకొస్తున్న పులి దగ్గరైపోయింది. ఇక తనకు చావు తథ్యం. కుళ్ళి కుళ్ళి కంపు కొడుతున్న తన శరీరాన్ని కైలాసం తినేస్తున్నాడు. తింటూ తింటూ తలయెత్తి దుమ్మల గుండులా వికటాట్టహాసం చేస్తున్నాడు... ఇంకా, ఇంకా మంట.

"అమ్మో!" అని కేకవేశాడు దయానిధి. ఠక్కున తెలివి వచ్చింది.

గొంతు తడి నిజంగా ఆరిపోయింది. విపరీతమైన దాహం. ఒళ్ళంతా చెమటతో తడిసి పోయింది.

దయానిధి కొన్ని క్షణాల్లో కలలోంచి తెప్పరిల్లుకు వరండాలోకి వెళ్ళి నీళ్ళుతాగి ముఖంమీద ఇన్ని నీళ్ళు జల్లుకున్నాడు.

అంతే మళ్ళీ నిద్ర పట్టలేదు. దూరంగా పోలీసు టాణాలోంచి గంటలు వినపడ్డాయి. ఒకటీ... రెండూ.. మూడు... నాలుగు.

"అంజనా నందనం వీరం జానకీ శోకనాశనం
కపీశ మక్షహన్తారం వందే లంకా భయంకరం..."

వీధి దీపం వెలుగు వరండా మీద పడుతోంది. అలవా రాతో పుస్తకంతీసి దేవుడి పటంకోసం వెతికాడు..... కనపడలేదు. శశి తీసిందేమో? ఇంకా తెల్లవారనేలేదు. నిద్రలో లేపి అడిగితే ఏంబావుంటుంది? ప్రొద్దున్నే అడగాలి.

అయిదున్నరయిందనుకున్న తరవాత లేచి స్నానానికి వెళ్ళాడు దయానిధి. దయానిధి స్నానంచేసి వస్తుంటే కేశవరావ్‌గారూ, భార్య ఎందుకో ఘర్షణ పడుతున్నారు. వారు బిగ్గరగా వాదించుకోవడం దయానిధికి కొత్త కాకపోయినా ఆరోజు అంత పెందరాడే గొడవెందుకు మొదలైందో ఊహించలేక పోయాడు.

ఓ అరగంట కూచుని ఇంగ్లీషు పద్యం కంఠస్థం చెయ్యదలచుకున్న దయానిధికి పక్కగదిలోని మాటలు వినిపించాయి. కేశవరావ్‌గారు తను కామాక్షమ్మ దగ్గర దాచుకున్నముప్ఫైయి రూపాయలు ఖర్చు చేసేశారు. ఇక తను జీతం కట్టడం ఎలా? పోనీ బట్టలైతే తర్వాత కుట్టించుకోవచ్చు. కాని జీతం? మాష్టారికి జీతా లందే వరకూ టైముంటుందా? ఒక్కోసారిమాష్టారికిజీతాలు మూడు నాలుగు నెలలు రావు.

దయానిధికి గుండెల్లో రాయి పడిపోయింది.

ఆంజనేయ మూర్తి పటం చూసుకుంటే బాగుణ్ను కాని ఎలా? శశి ఎక్కడ పెట్టిందో? మొద్దు నిద్ర ఇంకా లేవనేలేదు. పోనీ కామాక్షమ్మగారి నడిగితే? అమ్మో, అసలే ఏదో గొడవ పడుతున్నారు. కసిరేస్తే? దయానిధికి ఎక్కడలేని భయమూ ఎందుకో ఒక్కసారి వచ్చేసింది. ఇంక అక్కడ ఉండలేక చకచకా అంగలువేస్తూ మంగళవారం మహాలక్ష్మమ్మ గారింటికిబయులు దేరాడు.

మహాలక్ష్మమ్మగారి భర్త వకీలు. ఎప్పుడూ ఇంటిల్లి పాదీ హడావుడిలోనే ఉంటారు. నలుగురు పిల్లలూ, ఇద్దరు మరుదులూ, ముగ్గురు ఆడబిడ్డలూ—ఇల్లంతా ఎప్పుడూ కలకలలాడుతూ ఉంటుంది. తను వారం చెప్పక పోయినా ఫరవాలేదని ఆవిడ అంటూ ఉంటుంది. 'మువ్ తినే పిడికెడు మెతుకుల కోసం ముందెందుకు చెప్పడం, నాయనా, నీకు ఆకలేసినప్పుడు వచ్చి తిని పోవచ్చు'. కాని, తను మాత్రం మంగళవారం విధిగా పొద్దునే, ఆవిడ దగ్గరకు వెడతాడు. 'వంటయ్యే సరికి ఆలస్యం అవుతుంది, బాబూ, అంతవరకూ ఉండలేవు హోటల్లో ఏదో తిను' అని ఓ అర్ధ రూపాయి ఇవ్వడం ఆవిడకు అలవాటు.

మహాలక్ష్మమ్మ గారు అర్ధ రూపాయి యిస్తే ఈ పూటకి టిఫిను తినడం మానేసి ఓ ఆంజనేయ మూర్తి పటం గొని, కొత్తదని అది శశికి ఇచ్చి తన పటం తను తీసుకోవాలి. తొందర తొందరగా అడుగులువేస్తూ వీధి దాటాడు.

మహాలక్ష్మమ్మ గారి యింటి ముందు ఎప్పుడూ ఉండే అలికిడి లేదు. తీరా దగ్గరకు వచ్చి చూస్తే ఇంటికి తాళం వేసి ఉంది.

ఇన్నాళ్ళనుంచి చూస్తున్నాడు—వాళ్ళ యింటికి ఎప్పుడూ తాళం వేయలేదు.

ఇప్పుడెలా? కామాక్షమ్మగారిని ఓ రూపాయి అడుగు దామంటే తను దాచుకున్న డబ్బు కాస్తా మాష్టారు వాడేశారాయె.

ఆంజనేయ మూర్తి పటం తన దగ్గరనుంచి పోవ డమే ఈ కష్టాలన్నిటికీ కారణంలా కనిపిస్తోంది.

కామాక్షమ్మ గారితో భోజనం గురించి చెప్పాలనే నిశ్చయంతో ఇంటికి చేరిన దయానిధిని ఆవిడ బియ్యం నిండుకున్నాయని పెద్దమ్మాయితో చెప్పడం చెవిన పడింది.

మరో అయిదు నిమిషాలు అటూ ఇటూ చూసి శశి ఎక్కడ అని అడిగాడు దయానిధి ఆవిడని. చద్దిఅన్నం కూడా తినకుండానే బడికి వెళ్ళిపోయిందని తెలిపింది.



సంబరం

ఎస్. రామకోటేశ్వరరావు (విశాఖపట్నం)

. ఉస్సురనుకుంటూ బడివైపు బయులుదేరాడు. తోవలో కరుణాకరరావ్ కనిపించాడు.

"ఓయ్, నాకు ఓ పావలా ఇవ్వవూ?"

ఎప్పుడూ లేనిది ధైర్యంచేసి అడిగేశాడు దయానిధి.

ఎందుకు అని కనీసం అడగకుండా జేబులు తడుము కుని, "సారీ బ్రదర్ పదిహేను పైసలే ఉన్నాయ్!" కరుణాకరరావ్ ఇచ్చాడు.



| ఏకాంతం

ఎల్. ఎ. చాంద్‌కేకర్ (డోంబివ్లి)

డబ్బులు జాగ్రత్తగా జేబులో దాచుకుని శశి ఇంటికి రాగానే పటం సంగతి అడగటానికి నిశ్చయించుకుని పది కాగానే స్కూలుకి వెళ్ళి దయానిధి ముందు బెంచీలో కూర్చున్నాడు.

మొదటి పీరియడ్ ఇంగ్లీషు మాస్టారిది. గంట కొట్టి అయిదు నిముషాలు దాటింది. ఇంగ్లీషుమాస్టారు రాకపోతే తనకి ముందు బెంచీలో సీటుపోతుంది. అప్పటికే నరహరి, కైలాస్‌కుమార్ కొరకొర తనవంక చూస్తున్నారు.

పది నిముషాలయ్యాక ఇంగ్లీషు మాస్టారు వచ్చారు.

"సారీ బాయిస్ .. ఐ యామ్ లేట్..."ఎటెండెన్స్ తీసుకుని మళ్ళీ క్రిందటి రోజు చెప్పిన పద్యం బోధ పరిచారు. బ్లాక్‌బోర్డు మీద సమ్మరీ రాశారు.

పిల్లలు కాపీ చేసుకుంటుండగానే బెల్ అయిపోయింది. తరవాత పీరియడ్ తెలుగు మాస్టారిది.

ఆయన రావడం నరహరి, కైలాస్‌కుమార్ దయానిధి మీద ఫిరియాదు చెయ్యడం, తెలుగు మాస్టారు దయానిధిని వెనకబెంచీలోకి తరిమెయ్యడం జరిగిపోయాయి.

ఇకృలు, యణ్ణులు అంటూ చెప్పుకుపోతున్నారు మాస్టారు.

"మాస్టారూ! కాస్త బ్లాక్‌బోర్డుమీద రాయరూ?"

"ఏమిటీ, నువ్ చెప్పొచ్చావా? వెధవా కళ్ళు పోగలవ్. ఈ దొరికే ముష్టికూడా దొరకదు. చెప్పినట్టు విను. ఎప్పుడు ఏది బోర్డుమీద రాయాలో నాకు తెలుసు."

దయానిధి తలదించేసుకున్నాడు.

ఒంటిగంట బెల్ అయింది.

కడుపులో ఆకలి, మనసులో ఉదాసీనత. ఒళ్ళు మండుతున్నట్టనిపించింది ఎండలోకి వెళ్ళేసరికి దయానిధికి కళ్ళు తిరిగాయి.

గబగబా కుళాయి దగ్గరకు వెళ్ళి నీళ్ళు తాగి, రోడ్డు మీద బండిదగ్గర పకోడీ పొట్లం కొనుక్కుని పిల్లలు భోజనాలుచేసే వరండామీద కొచ్చాడు ఆకలి దహించేస్తోంది ఆవురావురని పొట్లం విప్పాడు.

గెద్దలా చేతిలోని పొట్లం ఎగరేసేశాడు నరహరి. కైలాస్ కుమార్—'ఒరేయ్ వీడు టిఫిన్లు మరిగాడురోయ్, ఎండి జేబులో డబ్బులు కాజేశాడో!'' అన్నాడు వెకిలిగా

"ఒరేయ్ దొంగవెధవా! దొంగపనులు చేసేవ్ సుమా !" ఒక్క చరుపు చరిచాడు నడ్డిమీద.

నడుం విరిగినంత పనయ్యింది దయానిధికి. కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగాయి. పకోడీలు మట్టిలో జల్లుకుపోయాయి.

రెండోపూట దయానిధి బడికి రాలేదు. కారణం ఎవరూ తెలుసుకోలేదు.

తల దించుకొని ఇల్లుచేరిన దయానిధికి శశి ఆంజనేయమూర్తి పటం బ్లేడుతో చుట్టూ కత్తిరిస్తూ కనపడింది.

"శశీ !" గట్టిగా అరిచాడు.

"ఆ !" అని శశి ఆంజనేయమూర్తి తల కత్తిరించేసింది.

గోడకు జేరగిలపడిపోయాడు దయానిధి.

"బొమ్మ చిరిగిపోయింది" అంటూ ఏడుపు లంకించుకుంది శశి.

ఆంజనేయమూర్తి పటం పోయింది. ఇక తన జీవితం అనవసరం. చుట్టూ ప్రపంచం తిరుగుతున్నట్లనిపించింది దయానిధికి.

తల్లి దూరంగా ఉంది. తనకోసం విచారించే దెవరు ? దేవుడిపటం ముక్కలనీ ఏరి జేబులో పదిలపరచుకున్నాడు దయానిధి.

రెండయినా ఎండ నిప్పులు చెరుగుతోంది.

దయానిధి మండుటెండలో తెలుగు మాస్టారి ఇంటివైపు బయలుదేరాడు. క్రింద రోడ్డుమీద తారు కరిగి మిల మిలా మెరుస్తోంది.

తెలుగు మాస్టారి ఇల్లు ఊరి చివరనుంది. ఇంటి చుట్టూ పెద్ద కాంపౌండు. మధ్య మధ్య కాంపౌండు గోడ పడిపోయింది. ఇంటి వెనక దూరంగా పెద్ద నుయ్యి.

గోడ విరిగిన ఖాళీలోంచి కాంపౌండులోకి వెళ్ళి నూతి దగ్గరగా ఒక్క క్షణం ఆలోచించాడు దయానిధి. ఒక నిశ్చయానికి వచ్చేశాడు. నూతిలో దూకుతుండగా అనిపించింది. ఓమారు దైవధ్యానం చేసుకుంటే. శ్లోకం గుర్తురాలేదు ..తెలుగు మాస్టారి ముఖమే కళ్ళముందు మెదులుతోంది. ఆయన వల్లించిన శబ్దం. గురుః, గురూ, గురవః. గురోః, గురోభ్యాం, గురుభ్యం. గురోః, గురువయ్, గురుషు ..గురుర్ బ్రహ్మ గురుర్ విష్ణుం, గురుర్ దేవో మహేశ్వరః...

తండ్రి వాంతులు, తల్లి ఏడుపు ...కామాక్షమ్మగారి దగ్గర దాచుకున్న మిప్పయి, బియ్యం విందుకున్నాయన్న మాటలు....పకోడీ పొట్లం...నరహరి దెబ్బ... తెలుగు మాస్టారి సంస్కృతభాషా ప్రతిభా....సవాలక్ష ఇతర విషయాలూ కనురెప్పపాటులో గిర్రున మనసులో తిరిగాయి.

నీటిలో బుడ బుడగలశబ్దం ఒక క్షణంలో ఆగిపోయింది.

*